సరస్వతీ పుష్కరాల ప్రారంభోత్సవానికి సీఎం రాక!

- హాజరవనున్న నలుగురు మంత్రులు, పలువురు స్వామీజీలు
- ఈనెల 15నుంచి కాళేశ్వరంలో సంరంభం



మహదేవపూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మూడు రాష్ట్రాల సరిహద్దులో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో ఈ నెల 15 నుంచి 26వ తేదీ వరకు సరస్వతీ పుష్కరాలు జరగనున్నాయి. రాష్ట్రంలో సరస్వతీ పుష్కరాలు జరిగే ఏకైక ప్రాంతం కావడంతో ఇక్కడి పవిత్ర త్రివేణి సంగమం వద్ద పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో 15వతేదీన జరిగే ప్రారంభ కార్యక్రమాలు, పూజలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నలుగురు మంత్రులతో పాటు పలువురు స్వామీజీలు హాజరుకానున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే ఓ స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు.

ఎస్‌ఆర్ విద్యార్థుల విజయభేరి

పదోతరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు
అభినందనలు తెలిపిన చైర్మన్ వరదారెడ్డి

6

వేసవిలో మూత్రపిండాల ఆరోగ్యంపై..

నేడు 'ఆంధ్రజ్యోతి' ఫోన్ ఇన్



సంప్రదించాల్సిన సమయం :
ఉదయం 11 గంటల నుంచి
12 గంటల వరకు

ఫోన్ నెంబరు:
70938 47967

వరంగల్ మెడికల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : వేసవి సమయంలో చాలామంది శరీరంలో నీటి శాతం తగ్గుదల (డీ హైడ్రేషన్)తో బాధపడుతుంటారు. ప్రస్తుతం ఎండవేడిమి తీవ్రంగా ఉన్న నేపథ్యంలో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. చాలామందిలో మూత్రపిండాలకు రక్త ప్రసరణ తగ్గుతుండటం కనిపిస్తుండగా.. ఇది మూత్రపిండాలు పాక్షికంగా గానీ, పూర్తిగా గానీ క్షీణించడానికి దారితీస్తుంది. ప్రధానంగా కిడ్నీలో రాళ్లు, మూత్ర నాళాల శ్లేష్మ పొరల్లో ఇన్ఫెక్షన్లు లాంటివి సంభవిస్తాయి. ఈ క్రమంలో ఎండల వేళ మూత్రపిండాల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకునేందుకు 'ఆంధ్రజ్యోతి' గురువారం కేఎంసీ, ఎంజీఎం యూరాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బైరం రణధీర్‌తో ఫోన్‌ఇన్ నిర్వహిస్తోంది. ప్రజలు ఈ ఫోన్‌ఇన్ ద్వారా డాక్టర్ రణధీర్‌ను సంప్రదించి వేసవిలో మూత్రపిండాల ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ఇతరత్రా కిడ్నీ సమస్యల గురించి తెలుసుకోవచ్చు.

కార్మిక చట్టాలు.. కాగితాల్లోనే!

- వెట్టిచాకిరీకి గురవుతున్న శ్రమజీవులు
- అమలుకాని కనీస వేతనాలు
- పనిగంటలకు మించి విధులు
- పనికితగ్గ వేతనం పొందని కార్మికులు
- అన్ని రంగాల్లోనూ ఇదే పరిస్థితి
- వలసకార్మికుల పరిస్థితి మరింత దయనీయం

నేడు మేడే

6

ఎస్ఆర్ విద్యార్థుల విజయభేరి

- ఎస్ఎస్‌సీ పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు
- అభినందనలు తెలిసిన చైర్మన్ వరదారెడ్డి



దీక్షిత్ రెడ్డి | హాసిని | శివచరణ్ | శివప్రియ | మణివర్ధన్ రెడ్డి | శివ ప్రియ

హనుమకొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్‌సీ పరీక్షా ఫలితాల్లో ఈ సారి కూడా జిల్లాలో, రాష్ట్రంలో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు సంచలనం సృష్టించారు. తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు. మొత్తం 600 మార్కులకు గాను సక్కర శివప్రియ 586, డి.దీక్షితారెడ్డి 586, ఎం.మనస్విని 585, మణివర్ధన్ 584, శివచరణ్ 584, వి.హాసిని 584 మార్కులు సాధించారు. ఇప్పటివరకు 23మందిపైగా విద్యార్థులు 580 మార్కులు సాధించి రాష్ట్రంలో ఎస్ఆర్ విజయపతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని ఆచరణలో పెడుతూ ఒత్తిడి లేని వాతావరణంలో, క్రమశిక్షణ, సృజనాత్మతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు. తమ విద్యాసంస్థల్లో పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ఐఐటీ, మెడికల్ ఫౌండేషన్‌లో ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థులను అన్ని పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి ఒక బృహత్తర షై పద్ధతిలో ప్రైమ్ స్కూల్స్ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించామన్నారు. ఈ అఖండ విజయాన్ని సాధించిన విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

మరోసారి సత్తాచాటిన తేజస్వి



హనుమకొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్‌సీ పరీక్షా ఫలితాల్లో తేజస్వి పాఠశాల విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో విజయదుందుభి మోగించారు. 590 మార్కులతో మేకల శ్రీనిత్య ఉమ్మడి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. మొత్తం 600 మార్కులకు గాను ఎ.సాయిసిరి 586, పి.ఆహన్య, బి.గౌతమ్ క్రిస్ 584, జి.రిషిక, కె.శ్రీనిధి 583, అయేషా తబుసమ్, పి.హృతిక్ రెడ్డి 581, పి.శృతిక, జి.పవన్ విదేష్, డి.సబరీష్ 580 మార్కులు సాధించారు. 579 నుంచి 570 వరకు 46 మంది, 569 నుంచి 560 వరకు 44 మంది, 559 నుంచి 550 వరకు 50 మంది, 549 నుంచి 540 వరకు 61 మంది విద్యార్థులు తమ సత్తాచాటారు. 539 కంటే తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 251 మందితో నయీంనగర్, పోచమ్మకుంట, ప్రశాంత్ నగర్ బ్రాంచ్‌లలో జిల్లా స్థాయిలో అధిక మార్కులు సాధించారు. ఈ సందర్భంగా బోధన, బోధనేతర సిబ్బందికి, తల్లిదండ్రులకు పాఠశాల చైర్మన్ రేషూరి జెన్నారెడ్డి, పిల్లలమర్రి చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ సంధ్య, జేపీ రావు, సహజ, రాజేందర్, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్

షైన్ విద్యార్థుల విజయదుందుభి

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్‌సీ ఫలితాలలో షైన్ విద్యార్థులు విజయదుందుభి మోగించారని చైర్మన్ మూగల కుమార్ యాదవ్ తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని షైన్ కళాశాలలో బుధవారం ఎస్ఎస్‌సీ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డైరెక్టర్‌లు పి.రాజేంద్రకుమార్, మూగల రమ, ఐఐటీ కోఆర్డినేటర్ మూగల రమేష్, షైన్ ఎర్రగట్టుగుట్ట చైర్మన్ జె.శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా బి.ఆదిత్య దిక్షిత్‌కు 588, జి.జ్ఞానదీప్ 580, పి.హాసిని, మణికంఠ, రింషా జైనబ్‌లకు 579, సాయిశ్రీ 578, మణిచందనకు 577, కార్తీక, త్రిషికాపటేల్ 576, సంప్రీత్ 575, రాజేష్‌కు 574, సాధించారు. 23మందికి 570కి పైగా, 53 మందికి 560కి పైగా 92 మందికి 550, 371 మందికి 500పైగా మార్కులు సాధించారని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు జి.రాజ్‌కుమార్, పి.విశాల్, ప్రగతిరెడ్డి, కవితారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన శివాని విద్యార్థులు

శివాని పాఠశాల విద్యార్థుల హవా

హనుమకొండ, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి) : ఎస్ఎస్‌సీ ఫలితాల్లో హనుమకొండలోని శివాని ఉన్నత పాఠశాల, బేబీ సైనిక్ స్కూల్ విద్యార్థులు మరోసారి విజయదుందుభి మోగించారు. రుద్రోజు శ్రేష్ఠ 577, మర్థ దివిజ 569, అద్దె శ్రీనిత్య 553, అంచురి మనస్వి 551, కుంట మనోజ్ 546, భూపతి అశ్వితారెడ్డి 545, షైన సహస్ర రాగశ్రీ 543, పెద్దిరెడ్డి మణిదీప్ రెడ్డి 539, వల్లాల ప్రణవ్ 539, అలువాలద దీవన్ కుమార్ 538 మార్కులు సాధించారు. రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ టి.స్వామి, డైరెక్టర్లు జి.సురేందర్ రెడ్డి, వి.చంద్రమోహన్, టి.రాజు ఎన్.రమేష్, ఎ.మురళీధర్, వి.సురేష్, ఎస్.సంతోష్‌రెడ్డితోపాటు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.



విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

త్రివేణి ప్రభంజనం

ఖమ్మం ఖానాపురం హవేలీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాల్లో త్రివేణి పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి. వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. 593, 590, 587, 586, 584, 583, 582, 581, 580మార్కులు సాధించారని తెలిపారు. 61మందికి 570 పైన, 200 మందికి 550కి, 680 మందికి 500లకు పైగా మార్కు లు సాధించారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన ఐఐటీ, నీట్, జేఎస్‌వో, ఎన్టీఎస్ఈ ఒలింపియాడ్ పరీక్షల్లో కూడా విజయం సాధించేలా బోధన చేస్తున్నామన్నారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ విజయాలు సాధించామన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని
400 అడుగులలో చేపట్టాలి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ధర్మసాగర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను ప్రారంభిస్తున్న స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను ప్రతీ లబ్ధి దారుడు 400 అడుగులలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ధర్మసాగర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్మాణం చేపట్టిన మోడల్ హౌజ్‌ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హయంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే , గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేశారన్నారు. రూ. 175 కోట్లతో నియోజకవర్గంలో ఇళ్లను నిర్మాణం చేపట్టబోతున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. రానున్న మూడు సంవత్సరాలలో 18 నుంచి 20లక్షల వరకు ఇళ్ల నిర్మాణం చేయనున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతీ పేద వాడికి ఇల్లును మంజూరు చేసి పేద ప్రజల సొంత ఇంటి కళను నెరవేస్తుందన్నారు. ఈ సంవత్సరం జనవరి 26న ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదగా నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.. క్యాతంపల్లి గ్రామంలో 130 ఇండ్లతో పాటు అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా, రైతు భరోసా మంజూరు అయ్యాయని తెలిపారు. అధికారులు చొరవ తీసుకొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులకు బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించే ప్రయత్నం చేయాలన్నారు. ప్రభుత్వం రైతులను ప్రోత్సహించడానికి సన్న వడ్లకు బోనస్ రూ.500 చెల్లిస్తుందన్నారు. అలాగే 25 లక్షల మంది రైతులకు యేడాదిలో 21వేల కోట్ల రుణామాఫీ చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, తహసీల్దార్ సదానందం, మండల పార్టీ అధ్యక్షుడు ప్రసాద్, మండల నాయకులు నాగరాజు, నర్సింహరెడ్డి, రమేష్ శరత్ , మాజీ సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

'భూ భారతి' పైలెట్ మండలంలో..
4,555 దరఖాస్తులు

500 అర్జీల పరిశీలన పూర్తి

ములుగు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న ధరణి పోర్టల్ స్థానంలో భూ భారతి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందుకు గాను రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టు మండలాలుగా ఎంపిక చేయగా.. వాటిలో ములుగు జిల్లా వెంకటాపూర్‌ను ప్రకటించింది. గతనెల 18న మంత్రులు సీతక్క, కొండా సురేఖతో కలిసి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. మండలంలోని రైతులకు భూ సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు పెట్టుకోవాలని వారు సూచించారు. దీంతో అన్నదాతల నుంచి మంచి స్పందన లభించింది. బుధవారంతో దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యింది. మండల వ్యాప్తంగా 4,555 దరఖాస్తులు వచ్చినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు. వీటిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పాత పాసుపుస్తకాలు తీసుకుని కొత్త పాసుపుస్తకాలు (తెలంగాణ) ఇవ్వాలంటూ 900 మంది రైతులు అర్జీ పెట్టుకున్నట్టు తెలిపారు. అందులో సూమారు 500దరఖాస్తులు పరిశీలించామన్నారు. 2014కు ముందు కొనుగోలు చేసి కొత్త పాసు పుస్తకాలు తీసుకునేందుకు మరో 900 దరఖాస్తులు, అసైన్డ్ భూమిని తమ పేర్లపై ఎక్కించాలంటూ సూమారుగా 700, విరాసత్ కింద దరఖాస్తు చేసుకున్న వారు 600 మంది, సర్వే నంబర్లు తప్పుగా నమోదు అయ్యాయంటూ 100 మంది రైతులు, పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పులు, తల్లిందండ్రుల పేర్లు తప్పుగా ఉన్నాయంటూ 200 మంది రైతులు, ధరణిలో అప్లై చేసుకున్న వారు 600 మంది రైతులు, అన్ని రకాల దరఖాస్తులు కలిపి సూమారు 250 దరఖాస్తులు వచ్చాయని మండల రెవెన్యూ అధికారులు తెలిపారు. గురువారం నుంచి 10మంది ఆర్ఐలు, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లు ఆయా గ్రామాల రైతులకు నోటీసులు పంపి తదుపరి రోజు తమ తమ ఇళ్లకు వెళ్లి వారి ఎదుటే సమస్యలకు పరిష్కారం చూపుతారని, దరఖాస్తు పెట్టుకున్న రైతులు ఇళ్ల వద్ద అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలన్నారు.

వేసవి క్రీడా శిక్షణకు వేళాయె..

నేటి నుంచి జూన్ 6వరకు ప్రత్యేక శిబిరాలు

వరంగల్ స్పోర్ట్స్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మే 1వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ క్రీడా శిక్షణా శిబిరాలను నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. హనుమకొండ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో చేపట్టనున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో చేరడానికి 20 రోజులుగా విద్యార్థుల, చిన్నారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించగా, ఏప్రిల్ 28తో గడువు ముగిసింది. దీనికి నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి 1700మందికి పైగా విద్యార్థులు పలు క్రీడాంశాలలో శిక్షణతీసుకునేందుకు దరఖాస్తులు చేసుకున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి అశోక్‌కుమార్ వెల్లడించారు. డీఎస్ఏ ఆధ్వర్యంలో దాదాపు 37రోజులపాటు జేఎన్ క్రీడా మైదానం, జిల్లా పరిధిలోని వివిధ మండల కేంద్రాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించడానికి ఏర్పాట్లను పూర్తి చేసిందని చెబుతున్నారు.

కాగా, 4వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 14ఏళ్ల వయస్సు లోపు బాల బాలికలు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనవచ్చు. ప్రతీ రోజు ఉదయం 6నుంచి 9గంటల వరకు సాయత్రం 4నుంచి 6గంటల వరకు అనుభవజ్ఞులైన కోచ్‌ల పర్యవేక్షణలో శిక్షణ అందిస్తారు. దాదాపుగా 20 క్రీడాంశాలలో నిర్వహించనున్న శిబిరంలో అత్యధికంగా అథ్లెటిక్స్, క్రికెట్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్స్, కబడ్డీ క్రీడలో పాల్గొనేందుకు చిన్నారులు ఆసక్తి కనబర్చుతున్నారు. కాగా, శిబిరాలను కలెక్టర్ ప్రావీణ్య గురువారం ప్రారంభించనున్నట్లు తెలిపారు.

కార్మిక చట్టాలు.. కాగితాల్లోనే!

- వెట్టిచాకిరీకి గురవుతున్న శ్రమజీవులు
- అమలుకాని కనీస వేతనాలు
- పనిగంటలకు మించి విధులు

నేడు మేడే



హనుమకొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : శ్రామిక ప్రజల అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం మేడే. కార్మికులంతా అత్యంత ఉత్సాహంతో జరుపుకొనే దీక్షాదినం. ప్రపంచ కార్మికులంతా తమ హక్కుల కోసం పోరాటాలను ఉధృతం చేస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థను అంతం చేసి.. శ్రమ దోపిడీ నుంచి శాశ్వత విముక్తి కావాలన్న తమ ఆకాంక్షను, అంతిమ లక్ష్యాన్ని పునరుద్ఘాటించే రోజు. ఇందుకోసం ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలారు. వారి అసమాన త్యాగఫలంగా వచ్చిందే మేడే. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం. ప్రపంచ కార్మికులారా ఏకంకండీ అనే మార్క్స్, ఎంగెల్స్‌లు పిలుపునిచ్చారు. ఆ పిలుపునకు అనుగుణంగానే ఎన్నో దేశాల్లో కార్మిక వర్గ పోరాటాలు జరిగాయి. మహత్తర అక్టోబరు విప్లవం ఫలితంగా తొలిసోషలిస్టు సమాజం ఏర్పడింది. ఆ తర్వాత అనేక దేశాలలో సోషలిస్టు విప్లవాలు, జాతీయ విముక్తి పోరాటాలు విజయవంతమయ్యాయి. కానీ ఇటీవల సోషలిజానికి తీవ్రమైన ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. కార్మికుల శ్రమ శక్తిని దోచుకోవడం ఎక్కువైంది. కార్మికులు, ఇతర శ్రామికులపై ఉక్కుపాదాన్ని మోపుతున్నారు. సంఘటిత.. అసంఘటిత రంగాల శ్రామికుల మొదలు.. మానసిక శ్రమ చేసే ఐటీ రంగ ఉద్యోగుల వరకు అందరికీ నేడు పని గంటల సమస్య ఏర్పడింది. కార్మికుల సంక్షేమానికి తెచ్చిన చట్టాలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. 1923లో మొదటి సారి భారత దేశంలో మేడేను పాటించారు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటంతో అప్పటి నుంచి కార్మిక వర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటి నుంచి మేడేను పాటిస్తున్నారు.

అన్నిరంగాల్లో శ్రమదోపిడీ..

అన్ని రంగాల్లో శ్రమ దోపిడీ కొనసాగుతూనే ఉంది. వ్యవసాయ, పారిశ్రామిక, విద్య, వైద్య తదితర రంగాల్లో కూలీలు, శ్రామికులు, ఉద్యోగులు వెట్టిచాకిరీ చేస్తున్నారు. కార్మిక చట్టాలున్నా అవి పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. ప్రైవేటు రంగ సంస్థల్లో కార్మికులు, ఉద్యోగులతో నిర్దేశిత పని గంటలకు మించి పని చేస్తున్నారు. ముఖ్యంగా ఐటీ రంగంలో ఎంతో మంది ఆడపిల్లలు, యువకులు పని చేస్తున్నారు. అసంఘటి రంగంలో ఈ శ్రమదోపిడీ మరీ ఎక్కువగా ఉంది. ఇటీవల ప్రభుత్వ కాంట్రాక్టు, పార్ట్‌టైమ్ ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్‌లోనూ కార్మిక చట్టాల నియమాలు అమలు కావడం లేదు. ఉదాహరణకు ఇంటర్మీడియట్ వ్యవస్థలో రెగ్యులర్ ఉద్యోగుల కన్నా కాంట్రాక్టు ఉద్యోగులే అధికం. ప్రభుత్వ రంగంలో పని చేసే ఉద్యోగుల సంఖ్య కూడా క్రమంగా తగ్గిపోతోంది. విద్యా, వైద్య రంగాల్లో ప్రైవేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతోంది. వెనకటి స్కూళ్లు 10 నుంచి 14 గంటల వరకు పని చేసేవి. పిల్లలను ఆరు గంటల కంటే ఎక్కువ చదివించకూడదని విద్యావేత్తలు, పరిశోధకులు చెబుతున్నా సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పేర పాఠశాలలు టీచర్లతో అడ్డగోలుగా పని చేయించుకుంటున్నాయి. ఇచ్చేది తక్కువ జీతమే అయినా 12 గంటలకు మించి పని చేయించుకుంటున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అసంఘటిత కార్మికులూ శ్రమదోపిడీని ఎదుర్కొంటున్నారు. కార్మికశాఖ అధికారులు దృష్టి పెట్టకపోవడంతో పరిశ్రమల యజమానులు కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. చిన్న, మధ్య, భారీ తరహా పరిశ్రమలన్నిటిలో కార్మికులు నిర్ణీత పని గంటలకన్నా ఎక్కువ సమయం విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఇటుకబట్టి కార్మికుల పరిస్థితి మరీ దయనీయం. వారు ఎండా, వానల్లో తడుస్తూ శ్రమిస్తున్నా వారికి ఇటుకబట్టీల యజమానులు తక్కువ కూలి ఇస్తున్నారు. ఇదేంటని అడిగితే మరుసటి రోజు పనిలోకి రానివ్వడం లేదు. ముఖ్యంగా ఇటుకబట్టీల్లో చిన్నపిల్లలతో పని చేయించడం మరీ దారుణం. ఒక పక్క బాలకార్మికాన్ని నిర్మూలించాలని ప్రభుత్వం పదే పదే చెబుతున్నా ఇటుకబట్టీల్లో ఇందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది.

దీనస్థితిలో వలస కార్మికులు

వలస కార్మికుల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. పొట్టకూటి కోసం కుటుంబాలతో సహా ఉపాధి వెతుక్కుంటూ వచ్చిన వారికి పని దొరకడమే గగనమౌతున్న సమయంలో దొరికిన చోట వారు పని చేస్తుండగా.. ఇదే అదనుగా యజమానులు వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు. తమ స్వస్థలాలకు తిరిగి వెంటనే వెళ్లలేనివీరు పని స్థలాల్లోనే తాత్కాలిక నివాసాలను ఏర్పాటు చేసుకొని కూలీలుగా పని చేస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులే వీరిలో ఎక్కువ. ఎక్కడ భవన నిర్మాణాలు జరుగుతున్నా అక్కడికి వెళ్లి రోజువారీ కూలీలుగా చేరి రోజంతా చెమటోడుస్తున్నా వారికి చేతికివచ్చే కూలీ తక్కువే. నిర్మాణంలో ఉన్న భవనాల్లోనే టార్పాలిన్లు, ప్లాస్టిక్ రేకులతో తాత్కాలిక షెడ్లను వేసుకొని అందులోనే ఉంటూ రోజంతా శ్రమిస్తున్నారు. కూలీలకు పని స్థలాల్లో కనీస సౌకర్యాలు కల్పించే విషయంలో కార్మిక శాఖ అధికారులు బిల్డర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

ఉపాధి హామీలో..

ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల పరిమాణం తగ్గించకుండా కేంద్ర ప్రభుత్వం శ్రమదోపిడీకి పాల్పడుతోంది. కూలీల దినసరి వేతనాన్ని పెంచుతున్నట్టు ప్రకటించినా వాస్తవానికి ఆ మేరకు అమలు కావడం లేదు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కార్మిక చట్టాల ప్రకారం రోజుకు సగటున రూ.300పైగా చెల్లించామని కేంద్రం చెబుతోంది. కానీ వాస్తవానికి సగటున రూ.271మాత్రమే కూలీలకు దక్కింది. తాజాగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఉపాధి హామీ కూలీల రోజువారి వేతనాన్ని రూ.300 నుంచి రూ.307కు పెంచింది. ఈ నిర్ణయంతో ఒరిగేదేమీ లేదని కార్మిక సంఘాలు పెదవి విరుస్తున్నాయి. పేదలైన కూలీలకు మేలు జరగాలంటే పని రేటు పెంచి పని పరిమాణాన్ని తగ్గించాలని పేర్కొంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 15,27,523 మంది కూలీలు ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్నారు. వీరిలో హనుమకొండ జిల్లాలో 1,70,063, వరంగల్ జిల్లాలో 2,39,504, జనగామ జిల్లాలో 2,31,313 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 2,41,166 మంది, మహబూబాబాద్ జిల్లాలో 4,63,513 మంది, ములుగు జిల్లాలో 1,81,946 మంది కూలీలు ఉపాధి హామీ పనులు చేస్తున్నారు. వీరికి శ్రమకు దగ్గ ఫలితం దక్కడం లేదు. పని స్థలాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ పని చేయాల్సి వస్తోంది.

పరిశ్రమల్లో కార్మికులు..

ఉమ్మడి జిల్లాలో మధ్య, భారీ తరహా పరిశ్రమలు, చిన్న సూక్ష్మతరహా పారిశ్రామిక యూనిట్లలతో మొత్తం 1,95,208 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో భారీ, మధ్య తరహా పరిశ్రమల్లో 13,146 మంది పని చేస్తున్నారు. చిన్న సూక్ష్మ తరహా పరిశ్రమల్లో 1,82,062 మంది విధులు నిర్వహిస్తున్నారు. భారీ మధ్య తరహా పరిశ్రమల్లో హనుమకొండ జిల్లాలో 6,342 మంది, వరంగల్ జిల్లాలో 3,214 మంది, జనగామ జిల్లాలో 1,227 మంది, మహబూబాబాద్ జిల్లాలో 1,350 మంది, ములగు జిల్లాలో 145 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 868 మంది పని చేస్తున్నారు. అలాగే చిన్న, సూక్ష్మతరహా (ఎంఎస్ఎంఈ) పరిశ్రమల్లో హనుమకొండ జిల్లాలో 81,542 మంది, వరంగల్ జిల్లాలో 24,702 మంది, జనగామ జిల్లాలో 21,620 మంది, మహబూబాబాద్ జిల్లాలో 19,356 మంది, ములుగు జిల్లాలో 4762 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 19,356మంది పని చేస్తున్నారు. సంఘటిత రంగంలో పని చేస్తున్నా వీరు కూడా శ్రమదోపిడీకి గురవుతున్నారు. శ్రమకు తగ్గ వేతనం లభించడం లేదు. పని గంటలు కూడా ఎక్కువే. కార్మికశాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేసి కార్మికుల పనిస్థితిగతులను, వారికి చెల్లిస్తున్న వేతనాల గురించి ఆరా తీయాల్సి ఉన్నా అలాంటిదేమీ కనిపించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
7 వరంగల్
గురువారం 1 మే 2025

‘పది’లో వెనుకబాటు



96.13 ఉత్తీర్ణతతో హనుమకొండ జిల్లా 18వ స్థానం

93.09 ఉత్తీర్ణతతో వరంగల్ జిల్లా 23వ స్థానం

- బాలికలదే పైచేయి.. ఇకపై మార్కుల మెమోలు
- జూన్ 3 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

వరంగల్ జిల్లా

వరంగల్ జిల్లా నుంచి 287ఉన్నత పాఠశాలల నుంచి మొత్తం 9,309మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వీరిలో బాలురు 4,779 బాలురు కాగా, బాలికలు 4,446. బాలురలో 4,369మంది (91.42శాతం) ఉత్తీర్ణత సాధించగా బాలికల్లో 4,219మంది (94.89శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణతలో బాలురకన్నా బాలికలదే పైచేయిగా ఉంది.

హనుమకొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వరంగల్, హనుమకొండ జిల్లాలు వెనుకబ డ్డాయి. 96.13శాతం ఉత్తీర్ణతా శాతంతో హనుమకొండ జిల్లా 18వ స్థానంలో నిలిచింది. కిందటేడుకన్నా ఈ సారి ఉత్తీర్ణతా శాతం స్వల్పంగా 1.04 శాతం పెరిగింది. వరంగల్ జిల్లా 93.09 ఉత్తీర్ణతా శాతంతో 23వ స్థానంలో నిలిచింది. కింద టేడుకన్నా ఈ సారి ఉత్తీర్ణత అతి స్వల్పంగా 0.96 శాతం పెరిగింది. రెండు జిల్లాలు కిందటేడుతో పోల్చితే ఉత్తీర్ణతలో మరీ వెనుకబడ్డాయి. హనుమకొండ జిల్లా కిందటేడు ఉత్తీర్ణతలో రాష్ట్రస్థాయిలో 10వ స్థానంలో నిలవగా ఈ సారి 18వ స్థానానికి పడిపోయింది. వరంగల్ జిల్లా కిందటేడు ఉత్తీర్ణతలో రాష్ట్ర స్థాయిలో 22వస్థానంలో నిలవగా, ఈసారి 23వ స్థానంతో సరిపెట్టుకున్నది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరిగాయి. పదో తర గతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు జిల్లా విద్యాశాఖ పలు చర్యలు తీసుకున్నప్పటికీ ఆశించిన ఫలితం దక్కలేదు. పైగా ఉత్తీర్ణతలో వెనుబడి పో వడం నిరాశ కలిగించింది. పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో వరుసగా రెండుసార్లు ప్రథమ స్థానంలో నిలి చిన చరిత్ర ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఉంది. కానీ తర్వా త కాలంలో క్రమంగా వెనుకబడుతూ వస్తోంది. కొవిడ్ తర్వా త ఉత్తీర్ణతలో ఈ రెండు జిల్లాలు పూర్తిగా వెనుకబడిపో యాయి. కాగా, ఈ రెండు జిల్లాల్లో పదోతరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది.

హనుమకొండ జిల్లా

హనుమకొండ జిల్లాలో 318ఉన్నత పాఠశాలల నుంచి మొత్తం 12,007 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 11,542 మంది పాసయ్యారు. వీరిలో 6,343 మంది బాలురలో 6,063 (95.59 శాతం) మంది, 5,664 మంది బాలికల్లో 5479 (96.73శాతం) మంది పాసయ్యారు. ఉత్తీర్ణతలో బాలురకన్నా బాలికలే మెరుగ్గా ఉన్నారు.

ఇకపై మార్కుల మెమోలు

ఇప్పటివరకు పదో తరగతి సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సీజీపీఏ ఇచ్చేవారు. కానీ ఇక నుంచి సబ్జెక్టుల వారీగా మా ర్కులు, గ్రేడ్‌లు ఇవ్వనున్నట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడిం చారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్ష లు, అంతర్గత పరీక్షల మార్కులతో పాటు మొత్తం మార్కు లు, గ్రేడ్‌ను పొందుపరచనున్నారు. అలాగే 20 ఇంటర్నల్ మార్కులకూ ఇంత వరకు గ్రేడింగ్ విధానమే ఉండగా, దీని స్థానంలో మార్కులు ప్రకటించనున్నారు. కొత్త మెమో సమూ నాను పాఠశాల విద్యాశాఖ మంగళవారం విడుదల చేసింది. ఈ సారి సబ్జెక్టుల వారీగా మార్కులు ఇస్తామని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థి ఫలితాలను పాస్, ఫేయిల్ అని స్పష్టంగా పేర్కొననున్నారు.

టెన్షన్.. టెన్షన్..

పదోతరగతి పరీక్షా ఫలితాల విడుదల జాప్యం కావడంతో విద్యార్థులు టెన్షన్ పడ్డారు. ఫలితాలు ముందుగా ప్రకటించిన సమయం కన్నా 45 నిమిషాలు ఆలస్యంగా విడుదలయ్యాయి. హైదరాబాద్ రవీంద్రభారతిలో మధ్యాహ్నం సరిగ్గా 1.30 గం టలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఫలితాలు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. దీంతో విద్యార్థులు, వా రి తల్లిదండ్రులు, విద్యాశాఖాధికారులు సైతం ఎంతో ఉత్కం ఠగా ఎదురుచూస్తూ కూర్చున్నారు. తీరా సమయం దగ్గర పడుతుండగా ఫలితాల విడుదలలో జాప్యం జరుగు తోందని, మధ్యాహ్నం 2.15గంటలకు విడుదలవుతాయని అధికారులు ప్రకటించారు. దీనితో విద్యార్థుల్లో టెన్షన్ మరింత పెరిగింది. మధ్యాహ్నం 2.15గంటలకు ఫలితాలను సీఎం విడుదల చేశారు.

సప్లిమెంటరీ పరీక్షలు

పదోతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరుగనున్నాయి. విద్యార్థులు మే 16 లోపు స్కూళ్లలో ఫీజు చెల్లించాలి. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు నిర్వహిం చనున్నారు. ఒక్కో సబ్జెక్టుకు రీకౌంటింగ్‌కు రూ.500, రీవెరికేష న్‌కు రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. రీకౌంటింగ్, రీవెరిఫి కేషన్ ఫలితాల కోసం ఎదురుచూడకుండా సప్లిమెంటరీ పరీక్షలు రాయాలని బోర్డు సూచించింది.

ఆశ్రమ పాఠశాలలు భేష్

వరంగల్ జిల్లాలో 87 స్కూళ్లు 100 శాతం ఉత్తీర్ణత

హనుమకొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లాలో 87 పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయని జిల్లా విద్యా శాఖ ప్రకటించింది. వీటిలో ప్రభుత్వ పాఠశాలలు 30, ప్రైవేటు పాఠశాలలు 57 ఉన్నాయి. నర్సంపేట మండలంలోని స్కూళ్లు అత్యధికంగా 96.01శాతం సాధించగా పర్వతగిరి మండలంలోని పాఠశాలలు అతితక్కువగా 88.25శాతం ఉత్తీర్ణ సాధించాయి. మండలాలవారీగా ఉత్తీర్ణతా శాతాన్ని చూస్తే చెన్నారావుపేట 93.65శాతం, దుగ్గొండి 95.63శాతం, గీసుకొండ 89.77శాతం, ఖానాపూర్ 92.76శాతం, ఖిలా వరంగల్ 90.53శాతం, నల్లబెల్లి 95.48శాతం, నర్సంపేట 96.01శాతం, నెక్కొండ 92.31శాతం, పర్వతగిరి 88.25శాతం, రాయపర్తి 94.63శాతం, సంగెం 95.42 శాతం, వరంగల్ 93.36శాతం, వర్ధన్నపేట 94.79శాతం ఉత్తీర్ణత సాధించాయి

పాఠశాలల వారీగా..

ఎయిడెడ్ పాఠశాలలు 81.67శాతం, ఆశ్రమ పాఠశాలలు 96శాతం, బీసీ సంక్షేమ పాఠశాలలు 98.83శాతం, ప్రభుత్వ పాఠ శాలలు 82.15శాతం, కేజీబీలు 95.24శాతం, మోడల్ స్కూళ్లు 91.37శాతం, ప్రైవేటు పాఠశాలలు 97.26శాతం, రెసిడెన్షియల్ పాఠశాలలు 98.63శాతం, రెసిడెన్షియల్ మైనారిటీ స్కూళ్లు 97.60 శాతం, సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు 96.64 శాతం, గిరిజన సంక్షేమ పాఠశాలలు 95.86శాతం, జిల్లా పరిష త్ స్కూళ్లు 87.48శాతం ఉత్తీర్ణత సాధించాయి.

550కిపైగా మార్కులు

జిల్లాలో 367 పాఠశాలలు 550కిపైగా మార్కులు సాధించా యి. ఖిలావరంగల్ ఏబీ పోర్టులోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థి మండనిశ్చల్ కార్తికేయ 579 మార్కులు తెచ్చుకున్నాడు.

బసవేశ్వరుడి బోధనలు స్ఫూర్తిదాయకం

వరంగల్ కలెక్టర్ సత్యశారద



బసవేశ్వర వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ సత్యశారద

వరంగల్ కలెక్టరేట్, ఏప్రిల్ 30 (ఆంధ్ర జ్యోతి): బసవేశ్వరుడి బోధనలు అందరికీ స్ఫూర్తిదాయకమని కలెక్టర్ డాక్టర్ సత్యశా రద అన్నా రు. బుధవారం కలెక్టరేట్‌లో మహా త్మా బసవేశ్వర 892వ జయంతిని నిర్వహించారు. బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనం తరం కలెక్టర్ మా ట్లాడుతూ.. మహాత్మా బసవేశ్వరు డు సమసమాజ స్థాపన కోసం పోరాటం చేశారని, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన చేసి కృషిని సమాజం మరిచిపోదని అన్నారు. లింగ వివక్ష ను వ్యతిరేకించిన అభ్యుదయవాది బసవేశ్వరుడని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి పుష్ప లత, డీఆర్‌డీవో కౌసల్యాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ రాయితీ చెల్లింపులకు మరో 3రోజులు అవకాశం

వరంగల్ కార్పొరేషన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఎల్‌ఆర్‌ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీం) ఫీజు చెల్లింపులలో 25 శాతం రాయితీ ఏప్రిల్ 30 వరకు గడువు ముసిగిన విషయం తెలిసిందే. కాగా, రాష్ట్రంలోని చాలా మున్సి పాలిటీలలో చాలామంది ఫీజులు చెల్లించేందుకు ఆసక్తి చూపినా సాంకేతిక కారణాల వల్ల చెల్లించలేకపోయారు. దీంతో మే 3వ తేదీ వరకు ఫీజులో 25 శాతం రాయితీలో ఫీజులు చెల్లించవచ్చని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శ్రీదేవి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ బల్దియా కార్యాలయంలో మరో మూడు రోజుల పాటు ఎల్‌ఆర్‌ఎస్ ఫీజులు స్వీకరించాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేసినట్లు బల్దియా అధికారులు వెల్లడించారు.



సమ్మె నోటీసు ఇచ్చిన కార్మిక సంఘాలు

వరంగల్ వ్యవసాయం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు సంబంధించి కార్మిక సంఘాల నాయకులు నోటీసు ఇచ్చారు. బుధవారం వారు వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డిని కలిశారు. ఆల్ ట్రేడ్ యూనియన్స్ దేశ వ్యాప్తంగా సమ్మె చేస్తున్నాయని, దానికి చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఉన్న అన్ని వ్యాపార వాణిజ్య సంస్థలు బంద్ పాటించాలని కోరారు. వారిలో ఏఐటీయూసీ జిల్లా కార్య దర్శి గన్నారపు రమేష్, సిఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముక్కెర రామస్వామి, సాగర్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



చాంబర్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డికి సమ్మె నోటీసు ఇస్తున్న కార్మిక సంఘాల నాయకులు

టెన్త్ ఫలితాల్లో న్యూ కౌటిల్యాస్ ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం

వరంగల్ టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): టెన్త్ ఫలితాల్లో వరంగల్ కరీమాబాద్‌లోని న్యూకౌటిల్యాస్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ మాట్లాడుతూ.. తమ విద్యార్థులు జి.శ్రీవల్లిక 560 మార్కులు, జి.వరుణ్ 559 మార్కులు, పి.వర్షిని 552 మార్కులతో పాటు 16 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి 100 శాతం ఫలితాలతో పాఠశాల పేరు నిలిబెట్టారని అన్నారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయబృందానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇండియన్ హైస్కూల్ ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

వరంగల్ టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వరంగల్ ఇండియన్ హైస్కూల్ విద్యార్థులు ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని కరస్పాండెంట్ వన్నాల గోవిందరాజులు, ప్రిన్సిపాల్ వన్నాల ఉమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ వన్నాల వికాస్‌రాజ్ అన్నారు. అయోషా సనోబార్ 582, ఎస్.జశ్వంత్ 569, ఎన్.విష్ణు 565, డి.కార్తీక్ 564, ఫాతిమా నిక్హల్ 562, యమ్.జశ్వంత్ 562, మిస్బకౌనిన్ 560, బి.నందిత 560, సయ్యద్ మోహనిద్దిన్ హరాస్సేన్ 558, జి.వర్షిణి 551 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా 23 మంది విద్యార్థులకు 500 మార్కులకు పైగా వచ్చాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మాంటిస్సోరి విద్యార్థుల విజయభేరి



హర్షవర్ధన్‌రెడ్డి (580)



మాన్విత్‌రావు (574)



డి.ఆనంది (569)



ఎస్.హర్షిణి (566)

వరంగల్ టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వరంగల్ పాపయ్యపేట చమన్‌లోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్‌సీ ఫలితాల్లో విజయభేరి మోగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లలితా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. తమ విద్యార్థులు ఏ.విష్ణువర్ధన్‌రెడ్డి 580, బి.మాన్విత్‌రావు 574, డి.ఆనంది 569, ఎస్.హర్షిణి 566 మార్కులు సాధించినట్లు తెలిపారు. అంతేకాకుండా తమ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించిందని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. వీరి విజయానికి సమకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

గోల్డెన్ ఓక్ స్కూల్‌లో ఉత్తమ ఫలితాలు



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల చైర్మన్ గంటా రవికుమార్

ఖిలావరంగల్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): శివనగర్‌లోని గోల్డెన్ ఓక్ హైస్కూల్ విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ గంటా రవికుమార్ విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఎంతో శ్రమపడి చదివి మొదటి మైలు రాయిని విజయవంతంగా పూర్తి చేశారని, భవిష్యత్‌లో కుడా మరెన్నో విజయాలు సాధించాలని ఆకాక్షించారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు పాఠ్యాంశాలలో మెళకువలు నేర్పిస్తూ వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు. స్కూల్ విద్యార్థులు మాట్లాడుతూ.. తమ పాఠశాలలో ప్రతిభకలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, అందుకే తాము ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని అన్నారు.

ఉర్సుగుట్ట ఎంజేపీ విద్యార్థినుల ప్రతిభ

కరీమాబాద్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల (ఉర్సుగుట్ట) విద్యార్థినులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఎస్సెస్సీ వార్షిక పరీక్షలకు 72 మంది విద్యార్థినులు హాజరు కాగా, 71 మంది (99 శాతం) ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ జనగామ అంజిరెడ్డి తెలిపారు. వారిలో కాశీరాజు లోహిత 567, చింతకింది సుష్మ 564, పింగిలి నవ్యశ్రీ 559 మార్కులు సాధించారని తెలిపారు.

టెక్నికల్ కోర్సుల్లో ఉద్యోగావకాశాలు ఎక్కువ

● ఎఫ్‌డీడీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తేజ్‌లోహిత్ రెడ్డి

గిర్మాజిపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌వేర్, ఫ్యాషన్, ప్లాస్టిక్, ప్యాకేజింగ్ టెక్నాలజీ కోర్సులు చదివితే ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని జాతీయ ఫుట్‌వేర్ డిజైన్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఎఫ్‌డీడీఐ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్.తేజ్‌లోహిత్ రెడ్డి అన్నారు. టెన్త్, ఇంటర్ విద్యార్థులకు ఈ కోర్సులు ఉజ్వల భవిష్యత్తును అందిస్తాయని ఆయన స్పష్టం చేశారు. బుధవారం వరంగల్ రైల్వేస్టేషన్ రోడ్డులోని ఓ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టెక్నికల్ కోర్సులు, విద్యార్హతలు, ఉపాధి అవకాశాల గురించి వివరించారు. ఇంజనీరింగ్, మెడికల్ తదితర కోర్సుల స్థాయిలోనే భారత ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఎఫ్‌డీడీఐ సంస్థలను అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పిందని అన్నారు. హైదరాబాద్‌తో పాటు దేశంలో 7 ప్రముఖ క్యాంపస్‌లను ఏర్పాటు చేసిందని చెప్పారు. అన్ని క్యాంపస్‌లలో బ్యాచ్‌లర్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్, బ్యాచ్‌లర్ ఆఫ్ ఫుట్ వేర్ డిజైన్, ప్రొడక్షన్, బ్యాచ్‌లర్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ, లైఫ్‌స్టైల్, ప్రొడక్షన్ డిజైన్ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులున్నాయని చెప్పారు. ఇందులోనే పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు కూడా ఉన్నాయని తెలిపారు. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ఇంటర్ ఉత్తీర్ణత, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు డిగ్రీ ఉత్తీర్ణత సరిపోతుందని అన్నారు. వీటికి ప్రవేశ పరీక్షలు జూన్‌లో ఉంటాయని, దరఖాస్తులు మే 7వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో డబ్లు.డబ్లు.డబ్లు. ఎఫ్‌డీడీఐ ఇండియాలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వివరాలకు 9440471336 నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కోర్సులు చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, విద్యా రుణాలు ఇస్తారని, అలాగే చదువుతున్నపుడే ఉద్యోగం పొందే అవకాశం కూడా ఉందని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యున్నత స్థాయి ల్యాబ్‌లు, ప్రాక్టికల్ శిక్షణతో ఈ కోర్సులు ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కోసం తమ సంస్థకు విదేవీ విశ్వవిద్యాలయాలు, అంతర్జాతీయ, జాతీయ పరిశ్రమలతో ఒప్పందాలు ఉన్నాయని తేజ్‌లోహిత్ రెడ్డి వివరించారు. ఇప్పటికే ఎంతోమంది అత్యున్నత వేతనాలు, హోదాతో ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. ఈ కోర్సులపై అవగాహన లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఐఏఎస్ అధికారి తేజ్‌లోహిత్ రెడ్డి

● ప్లాస్టిక్ రంగంలో..

ప్లాస్టిక్ రంగంలో గణనీయమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్, టెక్నాలజీ (సిపెట్) సంస్థ హైదరాబాద్ ఉందని ఆ సంస్థ శిక్షణాధికారి బి.ప్రవీణ్ కుమార్ అన్నారు. తమ సంస్థలో ప్లాస్టిక్ మౌల్డ్ టెక్నాలజీ, ప్లాస్టిక్ టెక్నాలజీలో 10వ తరగతి అర్హతతో మూడేళ్ల డిప్లొమా, సైన్స్‌డిగ్రీతో 2 ఏళ్ల పీజీ డిప్లొమా కోర్సులున్నాయని, వీటికి జూన్8న జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఇందుకుగాను మే29వరకు దరఖాస్తులు చేసుకోవాలని, వివరాలకు డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.సి.ఐ.పి.ఈ.టి.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ కోర్సులు చదివే విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు ఉంటాయని అన్నారు.

● మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ప్యాకేజింగ్ కోర్సులో..

అదేవిధంగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ సంస్థ డిప్యూటి డైరెక్టర్ ఎన్.నటరాజ్ మాట్లాడుతూ.. ఫుడ్, ఫార్మసీ తదితర పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలిచ్చే మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ప్యాకేజింగ్ కోర్సులో ప్రవేశాలకు జూన్ 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష జూన్ 22న ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కోర్సుల వివరాలకు సంస్థ వెబ్‌సైట్ డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.ఐ.ఐ.పి.ఇన్‌లో సెర్చ్ చేయాలని సూచించారు.

మునిసిపల్ కార్యదర్శిని కలిసిన మేయర్ సుధారాణి

వరంగల్ కార్పొరేషన్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మునిసిపల్ శాఖ (హెఎండీఏ) కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శ్రీదేవిని మేయర్ గుండు సుధారాణి కలిసి పూల మొక్కను అందించారు. బుధవారం హైదరాబాద్‌లోని పురపాలక శాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రైలు నుంచి జారిపడి ఒకరి మృతి

గిర్మాజిపేట, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి) : చింతల్‌పల్లి రైల్వేస్టేషన్ యార్డులో బుధవారం తెల్లవారుజామున వరంగల్ వైపు వెళ్తున్న రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. తను 5 అడుగుల 3 అంగుళాలు ఎత్తు, ఎరుపు రంగు శరీరం, గుండ్రని ముఖం, వీపుపై పుట్టుమచ్చ కలిగి ఉన్నాడని వరంగల్ జీఆర్‌పీ సీఐ.పి.సురేందర్ తెలిపారు. మృత దేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచామని, తను విజయవాడ రైల్వేస్టేషన్‌లో భోజనం చేసిన రశీదు దొరికిందని, దీని ఆధారంగా విచారణ జరుపుతున్నామని తెలిపారు. కుటుంబసభ్యులు, బంధువులు ఉంటే 9701747014 నంబర్‌లో సంప్రదించాలని సీఐ కోరారు.

వ్యాపారి ఆత్మహత్య

గిర్మాజిపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : వరంగల్-చింతల్‌పల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య వంచనగిరి రైల్వేగేటు సమీపంలో బుధవారం మధ్యాహ్నం ఓ వ్యాపారి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహం వద్ద లభించిన సెల్‌ఫోన్ ఆధారంగా తను నర్సంపేట నెహ్రూనగర్‌కు చెందిన వ్యాపారి అడుప రాజేశ్వర్(46)గా గుర్తించినట్లు వరంగల్ జీఆర్‌పీ సీఐ. పి.సురేందర్ తెలిపారు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చామన్నారు. హెడ్ కానిస్టేబుల్ కె.భాస్కర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగులకు విరమణ సహజం: మేయర్

వరంగల్ కార్పొరేషన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఉద్యోగికి విరమణ సహజమని మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం బల్దియా పరిధిలో ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సూపరింటెండెంట్ రవీందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, ఇన్‌చార్జ్ సీపీ రవీంద్ర రాడేకర్, ఇంజనీరింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీగణేశ్, డీఎఫ్‌వో శంకర్‌లింగం, హెచ్‌వోలు రమేష్, లక్ష్మారెడ్డి, డీసీపీలు ప్రసన్నరాణి, సెక్రెటరీ అలివేలు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



వరంగల్ స్టేషన్ రోడ్‌లో విచ్చలవిడిగా పార్కింగ్ చేసిన వాహనాలు



వరంగల్ స్టేషన్ రోడ్‌లో ఫుట్‌పాత్‌పై బోర్డులు, వాహనాల పార్కింగ్



జేపీఎన్ రోడ్‌లో అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసిన వాహనాలు



బట్టల బజార్‌లో ట్రాఫిక్ జామ్

పద్ధతి లేని పార్కింగ్..

హద్దులు లేని ఆక్రమణలు

వరంగల్ మహా నగరంలో ఫుట్‌పాత్‌లు కనపడకుండా పోతున్నాయి. కొన్నిచోట్ల చిరువ్యాపారులు, మరికొన్ని చోట్ల దుకాణాదారులు ఆక్రమిస్తున్నారు. మరికొన్ని చోట్ల దుకాణాదారులు తమ షాప్ ముందటి ఫుట్‌పాత్ స్థలాన్ని ఏకంగా అద్దెకిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనికి తోడు వినియోగదారులు వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా కొన్ని కమర్షియల్ కాంప్లెక్స్‌లలో సెల్లార్లను సైతం కిరాయికి ఇస్తున్నారు. దీంతో కొనుగోలుదారులు తమ వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. ఫలితంగా ట్రాఫిక్‌కు ఇబ్బంది అవుతోంది. వరంగల్ నుంచి కాజీపేట వరకు ఇదే పరిస్థితి ఉంది. ఎంజీఎం నుంచి పాపయ్యపేట్ చమన్, బట్టల బజార్, ఆర్ఎన్‌టీ రోడ్, పోచమ్మమైదాన్ నుంచి దేశాయిపేట వరకు, పోచమ్మమైదాన్ నుంచి కాశిబుగ్గ మీదుగా వరంగల్ స్టేషన్ వరకు, వెంకట్రామ జంక్షన్ నుంచి లేబర్‌కాలనీ వరకు, హెడ్ పోస్టాఫీస్ నుంచి నాయుడు పెట్రోల్ పంపు వరకు, హనుమకొండలో పెట్రోల్‌పంపు జంక్షన్ నుంచి అటు బీమారం వరకు, ఇటు అదాలత్ వరకు ఇదే దుస్థితి ఉంది. ఇప్పటికైనా బల్దియా అధికారులు, ట్రాఫిక్ పోలీసులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

- వరంగల్ సిటీ (ఆంధ్రజ్యోతి)



బట్టల బజార్‌లో ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు



బట్టల బజార్‌లో ఫుట్‌పాత్‌ను ఆక్రమించిన వాహనాలు



సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వద్ద ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేసిన డబ్బాలు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి 574 మార్కులు

గిర్మాజిపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో వరంగల్ నగరంలోని కృష్ణకాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 93 శాతం ఉత్తీర్ణత సాధించింది. వారిలో బి.విష్ణువర్ధన్ సింగ్ 574 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచాడు. అదే విధంగా ఎస్.లావణ్య 551, జి.దీపిక 547 మార్కులు సాధించారు. మరో 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. పాఠశాల టాపర్‌గా నిలిచిన విష్ణువర్ధన్ సింగ్‌తో పాటుగా తల్లిదండ్రులను డీఈవో జ్ఞానేశ్వర్ అభినందించారు. అంతేగాకుండా ఉచితంగా ఇంటర్, ఇంజనీరింగ్ లేదా మెడిసిన్ కోర్సులు చదివించే మేధా టాలెంట్ స్కాలర్‌షిప్‌కు కూడా విష్ణువర్ధన్ ఎంపిక కావడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎంఈవో గంపా అశోక్ కుమార్, ఇన్‌చార్జి హెచ్ఎం కె.సందీప్, ఉపాధ్యాయులు మస్నా వెంకటేశ్వర్లు, బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



విష్ణువర్ధన్ సింగ్‌ను అభినందిస్తున్న డీఈవో జ్ఞానేశ్వర్

దరఖాస్తుల ఆహ్వానం

కరీమాబాద్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు కోరుతున్నామని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల జూనియర్ కళాశాలల వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ మదగాని సరిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలకు వరంగల్ ఉర్సు గుట్ట, నెక్కొండలో, అదేవిధంగా బాలురకు ఖిలావరంగల్, నల్లబెల్లిలో జూనియర్ కళాశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో మొదటి సంవత్సరము అడ్మిషన్ కోసం మే 12వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో అప్లికేషన్‌లను సమర్పించాలని సూచించారు. ఎంజీపీలో చదివిన విద్యార్థులు డైరెక్టుగా ప్రిన్సిపాల్‌కు అప్లికేషన్ పెట్టుకోవాలని, ఇతరులు ఎంజెపిటి బిసి డబ్ల్యూఆర్‌సి.టిఈఏఎల్ఎన్‌జిఏఎన్ఏ.జివోటి.ఐఎన్‌లో అప్లై చేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కో-ఆర్డినేటర్ మదగాని సరిత కోరారు.

మార్కెట్ భూములను ప్రైవేటుపరం చేయొద్దు


ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్‌రావు

వరంగల్ సిటీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు సంబంధించిన భూమిని ప్రైవేటువాళ్లకు అప్పగించే యోచనను మానుకోవాలని, ప్రైవేటువాళ్లకు అప్పగిస్తే ఊరుకునేదిలేదని ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్‌రావు అన్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో మార్కెటింగ్‌శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. మార్కెట్‌కు సంబంధించిన విషయాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు సంబంధించిన 35 గుంటల భూమి ప్రధాన రహదారి పక్కనే (మార్కెట్ పక్కనే) ఉందని, కోట్ల రూపాయల విలువైన ఆ భూమిని నామమాత్రపు లీజుతో కొట్టేసేందుకు కొందరు మార్కెట్ అధికారులతో లాబీయింగ్ చేస్తున్నారని, అలా చేస్తే రైతు సంఘాలన్నీ ఏకమై అడ్డుకుంటామని తెలిపారు. ఇప్పటికే సదరు సంస్థకు 30 ఏళ్లక్రితమే ఏనుమాముల మార్కెట్ కమిటీ పాత మార్కెట్ వద్ద భూమి కట్టబెట్టిందని, ప్రస్తుతం ఏనుమాముల మార్కెట్లో ఓ భవనాన్ని వాళ్ల అవసరాల కోసం వాడుకుంటున్నారని వివరించారు. మళ్లీ ఇప్పుడు మార్కెట్ పక్కనే ఉన్న భూమిపై ఆ సంస్థ కన్ను పడిందని, దాన్ని ఎలాగైన సాధించుకునేందుకు మార్కెటింగ్ శాఖ అధికారులతో మంత్రాంగం నడుపుతున్నారని మంత్రికి తెలిపారు. ఆ భూమిలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించి ఆదాయాన్ని సమకూర్చుకోవాలని, లేదా కూరగాయలు, పండ్లు, పూలు, మాంసం మార్కెట్లను నిర్మించి మార్కెట్ కమిటీకి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. మార్కెట్లో జీరో వ్యాపారాన్ని అరికట్టేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి మార్కెటింగ్‌శాఖతో అనుసంధానం చేయాలని, మార్కెట్‌కు వచ్చే ప్రతీ బస్తా ఇన్‌కమింగ్, అవుట్ గోయింగ్ వివరాలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టగలిగితే ఏటా 20 కోట్ల ఆదాయాన్ని అదనంగా పొందే అవకాశం ఉంటుందని మంత్రికి వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్ల చంద్రశేఖర్, మాదం తిరుపతి, మాడిశెట్టి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు సమస్యలను వివరిస్తున్న చందర్‌రావు తదితరులు



'పది'లో వెనుకబాటు



96.13 ఉత్తీర్ణతతో హనుమకొండ జిల్లా 18వ స్థానం

93.09 ఉత్తీర్ణతతో వరంగల్ జిల్లా 23వ స్థానం

- బాలికలదే పైచేయి.. ఇకపై మార్కుల మెమోలు
- జూన్ 3 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

వరంగల్ జిల్లా

వరంగల్ జిల్లా నుంచి 287ఉన్నత పాఠశాలల నుంచి మొత్తం 9,309మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వీరిలో బాలురు 4,779 బాలురు కాగా, బాలికలు 4,446. బాలురలో 4,369మంది (91.42శాతం) ఉత్తీర్ణత సాధించగా బాలికల్లో 4,219మంది (94.89శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణతలో బాలురకన్నా బాలికలదే పైచేయిగా ఉంది.

హనుమకొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వరంగల్, హనుమకొండ జిల్లాలు వెనుకబడ్డాయి. 96.13శాతం ఉత్తీర్ణతా శాతంతో హనుమకొండ జిల్లా 18వ స్థానంలో నిలిచింది. కిందటేడుకన్నా ఈ సారి ఉత్తీర్ణతా శాతం స్వల్పంగా 1.04 శాతం పెరిగింది. వరంగల్ జిల్లా 93.09 ఉత్తీర్ణతా శాతంతో 23వ స్థానంలో నిలిచింది. కింద టేడుకన్నా ఈ సారి ఉత్తీర్ణత అతి స్వల్పంగా 0.96 శాతం పెరిగింది. రెండు జిల్లాలు కిందటేడుతో పోల్చితే ఉత్తీర్ణతలో మరీ వెనుకబడ్డాయి. హనుమకొండ జిల్లా కిందటేడు ఉత్తీర్ణతలో రాష్ట్రస్థాయిలో 10వ స్థానంలో నిలవగా ఈ సారి 18వ స్థానానికి పడిపోయింది. వరంగల్ జిల్లా కిందటేడు ఉత్తీర్ణతలో రాష్ట్ర స్థాయిలో 22వస్థానంలో నిలవగా, ఈసారి 23వ స్థానంతో సరిపెట్టుకున్నది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరిగాయి. పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు జిల్లా విద్యాశాఖ పలు చర్యలు తీసుకున్నప్పటికీ ఆశించిన ఫలితం దక్కలేదు. పైగా ఉత్తీర్ణతలో వెనుబడి పోవడం నిరాశ కలిగించింది. పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో వరుసగా రెండుసార్లు ప్రథమ స్థానంలో నిలిచిన చరిత్ర ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఉంది. కానీ తర్వాత కాలంలో క్రమంగా వెనుకబడుతూ వస్తోంది. కొవిడ్ తర్వాత ఉత్తీర్ణతలో ఈ రెండు జిల్లాలు పూర్తిగా వెనుకబడిపోయాయి. కాగా, ఈ రెండు జిల్లాల్లో పదోతరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది.

హనుమకొండ జిల్లా

హనుమకొండ జిల్లాలో 318ఉన్నత పాఠశాలల నుంచి మొత్తం 12,007 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 11,542 మంది పాసయ్యారు. వీరిలో 6,343 మంది బాలురలో 6,063 (95.59 శాతం) మంది, 5,664 మంది బాలికల్లో 5479 (96.73శాతం) మంది పాసయ్యారు. ఉత్తీర్ణతలో బాలురకన్నా బాలికలే మెరుగ్గా ఉన్నారు.

ఇకపై మార్కుల మెమోలు

ఇప్పటివరకు పదో తరగతి సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సీజీపీఏ ఇచ్చేవారు. కానీ ఇక నుంచి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్‌లు ఇవ్వనున్నట్టు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, అంతర్గత పరీక్షల మార్కులతో పాటు మొత్తం మార్కులు, గ్రేడ్‌ను పొందుపరచనున్నారు. అలాగే 20 ఇంటర్నల్ మార్కులకూ ఇంత వరకు గ్రేడింగ్ విధానమే ఉండగా, దీని స్థానంలో మార్కులు ప్రకటించనున్నారు. కొత్త మెమో నమూనాను పాఠశాల విద్యాశాఖ మంగళవారం విడుదల చేసింది. ఈ సారి సబ్జెక్టుల వారీగా మార్కులు ఇస్తామని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థి ఫలితాలను పాస్, ఫేయిల్ అని స్పష్టంగా పేర్కొననున్నారు.

టెన్షన్.. టెన్షన్..

పదోతరగతి పరీక్షా ఫలితాల విడుదల జాప్యం కావడంతో విద్యార్థులు టెన్షన్ పడ్డారు. ఫలితాలు ముందుగా ప్రకటించిన సమయం కన్నా 45 నిమిషాలు ఆలస్యంగా విడుదలయ్యాయి. హైదరాబాద్ రవీంద్రభారతిలో మధ్యాహ్నం సరిగ్గా 1.30 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఫలితాలు విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యాశాఖాధికారులు సైతం ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తూ కూర్చున్నారు. తీరా సమయం దగ్గర పడుతుండగా ఫలితాల విడుదలలో జాప్యం జరుగుతోందని, మధ్యాహ్నం 2.15గంటలకు విడుదలవుతాయని అధికారులు ప్రకటించారు. దీనితో విద్యార్థుల్లో టెన్షన్ మరింత పెరిగింది. మధ్యాహ్నం 2.15గంటలకు ఫలితాలను సీఎం విడుదల చేశారు.

సప్లిమెంటరీ పరీక్షలు

పదోతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరుగనున్నాయి. విద్యార్థులు మే 16 లోపు స్కూళ్లలో ఫీజు చెల్లించాలి. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఒక్కో సబ్జెక్టుకు రీకౌంటింగ్‌కు రూ.500, రీవెరికేషన్‌కు రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ ఫలితాల కోసం ఎదురుచూడకుండా సప్లిమెంటరీ పరీక్షలు రాయాలని బోర్డు సూచించింది.

ఆశ్రమ పాఠశాలలు భేష్

వరంగల్ జిల్లాలో 87 స్కూళ్లు 100 శాతం ఉత్తీర్ణత

హనుమకొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లాలో 87 పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయని జిల్లా విద్యాశాఖ ప్రకటించింది. వీటిలో ప్రభుత్వ పాఠశాలలు 30, ప్రైవేటు పాఠశాలలు 57 ఉన్నాయి. నర్సంపేట మండలంలోని స్కూళ్లు అత్యధికంగా 96.01శాతం సాధించగా పర్వతగిరి మండలంలోని పాఠశాలలు అతితక్కువగా 88.25శాతం ఉత్తీర్ణ సాధించాయి. మండలాలవారీగా ఉత్తీర్ణతా శాతాన్ని చూస్తే చెన్నారావుపేట 93.65శాతం, దుగ్గొండి 95.63శాతం, గీసుకొండ 89.77శాతం, ఖానాపూర్ 92.76శాతం, ఖిలా వరంగల్ 90.53శాతం, నల్లబెల్లి 95.48శాతం, నర్సంపేట 96.01శాతం, నెక్కొండ 92.31శాతం, పర్వతగిరి 88.25శాతం, రాయపర్తి 94.63శాతం, సంగెం 95.42 శాతం, వరంగల్ 93.36శాతం, వర్దన్నపేట 94.79శాతం ఉత్తీర్ణత సాధించాయి

పాఠశాలల వారీగా..

ఎయిడెడ్ పాఠశాలలు 81.67శాతం, ఆశ్రమ పాఠశాలలు 96శాతం, బీసీ సంక్షేమ పాఠశాలలు 98.83శాతం, ప్రభుత్వ పాఠశాలలు 82.15శాతం, కేజీబీలు 95.24శాతం, మోడల్ స్కూళ్లు 91.37శాతం, ప్రైవేటు పాఠశాలలు 97.26శాతం, రెసిడెన్షియల్ పాఠశాలలు 98.63శాతం, రెసిడెన్షియల్ మైనారిటీ స్కూళ్లు 97.60 శాతం, సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు 96.64 శాతం, గిరిజన సంక్షేమ పాఠశాలలు 95.86శాతం, జిల్లా పరిషత్ స్కూళ్లు 87.48శాతం ఉత్తీర్ణత సాధించాయి.

550కిపైగా మార్కులు

జిల్లాలో 367 పాఠశాలలు 550కిపైగా మార్కులు సాధించాయి. ఖిలావరంగల్ ఏబీ పోర్టులోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థి మండనిశ్చల్ కార్తికేయ 579 మార్కులు తెచ్చుకున్నాడు.

బసవేశ్వరుడి బోధనలు స్ఫూర్తిదాయకం

వరంగల్ కలెక్టర్ సత్యశారద



బసవేశ్వర వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ సత్యశారద

వరంగల్ కలెక్టరేట్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): బసవేశ్వరుడి బోధనలు అందరికీ స్ఫూర్తిదాయకమని కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో మహాత్మా బసవేశ్వర 892వ జయంతిని నిర్వహించారు. బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా బసవేశ్వరుడు సమసమాజ స్థాపన కోసం పోరాటం చేశారని, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన చేసి కృషిని సమాజం మరిచిపోదని అన్నారు. లింగ వివక్షను వ్యతిరేకించిన అభ్యుదయవాది బసవేశ్వరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి పుష్పలత, డీఆర్‌డీవో కౌసల్యాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ రాయితీ చెల్లింపులకు మరో 3రోజులు అవకాశం

వరంగల్ కార్పొరేషన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీం) ఫీజు చెల్లింపులలో 25 శాతం రాయితీ ఏప్రిల్ 30 వరకు గడువు ముగిసిన విషయం తెలిసిందే. కాగా, రాష్ట్రంలోని చాలా మున్సిపాలిటీలలో చాలామంది ఫీజులు చెల్లించేందుకు ఆసక్తి చూపినా సాంకేతిక కారణాల వల్ల చెల్లించలేకపోయారు. దీంతో మే 3వ తేదీ వరకు ఫీజులో 25 శాతం రాయితీలో ఫీజులు చెల్లించవచ్చని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శ్రీదేవి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ బల్దియా కార్యాలయంలో మరో మూడు రోజుల పాటు ఎల్ఆర్ఎస్ ఫీజులు స్వీకరించాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేసినట్టు బల్దియా అధికారులు వెల్లడించారు.

అంకిత భావంతో పనిచేసే వారికే గుర్తింపు

• ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

గీసుగొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఏ స్థాయి ఉద్యోగమైన అందులో అంకితభావంతో పనిచేసే వారికే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి అన్నారు. కొనాయిమాకుల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నండెల్లి అశోక్‌రావు ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన సభను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అశోక్‌రావు, మంజుల దంపతులను ఘనంగా సన్మానించారు. కళాశాల అభివృద్ధికి తన నిధుల నుంచి రూ.5లక్షలను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కాగా గీసుగొండ ఎంపీవోగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొంది


అశోక్‌రావు దంపతులను సన్మానిస్తున్న శ్రీపాల్‌రెడ్డి

న అడెపు ప్రభాకర్‌ను, శాయంపేటహవేలి కార్యదర్శిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన రవికర్ బాబును ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీపీవో కల్పన, మండల ప్రత్యేక అధికారి సురేష్, డీఎల్‌పీవో వేదవతి, ఎంపీడీవో కృష్ణవేణి, తహసీల్దార్ రియాజుద్దీన్, నెక్కొండ ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవోల సంఘం శేషాంజ నేయస్వామి, మాజీ ఎంపీపీ సౌజన్య, మాజీజెడ్పీటీసీ ధర్మారావు పాల్గొన్నారు.

భూ భారతి చట్టం.. చరిత్రాత్మకం

• నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నెక్కొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం చరిత్రాత్మక మార్పు అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. నెక్కొండలోని రైతు వేదిక భవనంలో బుధవారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్యశారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారమంటూ ప్రవేశపెట్టిన ధరణిచట్టంలోని లోపాలు భూముల యజమానులకు శాపంగా మారాయన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం మేధావుల ఆలోచనలతో భూ భారతి చట్టానికి శ్రీకారం చుట్టిందన్నారు. భూ సమస్యల సత్వర పరిష్కారం చట్టం లక్ష్యమని, 99శాతం స్థానిక తహసీల్దార్ కార్యాలయాల్లోనే పరిష్కారమవుతాయన్నారు. ఒక్క నెక్కొండ మండలంలోనే ఇప్పటి వరకూ 4,120 ఏకరాల భూములకు సంబంధించి సమస్యల పరిష్కారానికి 6,293 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. భూ సమస్యల పరిష్కారంలో విప్లవాత్మక మార్పే భూ భారతి చట్టమని, రైతుల మేలు కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

సత్వరమే పరిష్కారం : కలెక్టర్ సత్యశారద

ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను వెంటనే తమ దృష్టికి తీసుక వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ సత్యశారద తెలిపారు. భూ భారతి చట్టం (1/2025) ఎలాంటి భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కారిస్తారనే విషయాన్ని వివరించారు. భూముల యజమానులు వారి సమస్యల పరిష్కారానికి అధికారులకు ఏ విధంగా వినతి పత్రాలను అందించాలనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్, తహసీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఏవో నాగరాజు, సూరుపల్లి సొసైటీ చైర్మన్ ఘంటా దామోదర్‌రెడ్డి, ఏఈవోలు, మహిళ సంఘం సభ్యులు, రైతులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

• భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం

నర్సంపేట టౌన్ (ఆంధ్రజ్యోతి): భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని రైతు వేదిక భవనంలో బుధవారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి 2025 రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పేర్కొన్నారు. ఏళ్లనాటి సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం పరిష్కారం చూపుతుందన్నారు. భూ భారతి చట్టంపై అవగాహన పెంచుకొని వినియోగించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్. సొసైటీ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రాజేశ్, ఏవో కృష్ణకుమార్, ఏఈవో మెండు అశోక్, రైతులు పాల్గొన్నారు.


నెక్కొండలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

భూ భారతితో రైతులకు ఎంతో మేలు

• విజయ్‌సాగర్, తహసీల్దార్, వర్ధన్నపేట

ఫటా ఫట్



ఆంధ్రజ్యోతి: భూ భారతితో రైతులకు ఎలాంటి మేలు జరుగుతుంది?

తహసీల్దార్ : గతంలో ధరణిలో భూ సమస్యలు వచ్చినట్లయితే న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చేది. భూ భారతిలో రెవెన్యూ అప్లెట్ అథారిటీ అప్పగించడంతో భూ సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యే అవకాశముంది.

ఆంధ్రజ్యోతి: వారసత్వంపై ఎన్ని రోజుల్లో తుదినిర్ణయం తీసుకుంటారు?

తహసీల్దార్ : వారసత్వంపై స్థానికంగా విచారణ చేసి వారం రోజుల్లో పూర్తి చేస్తాం. ప్రభుత్వం అధికారికంగా 30 రోజులు గడువు ఇచ్చింది.

ఆంధ్రజ్యోతి: రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ ఎలా ఉంది?

తహసీల్దార్ : గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు 75 శాతం ప్రజలు మాత్రమే తీసుకునే వారు. ప్రస్తుతం ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేయడంతో 96శాతం ప్రజలు తీసుకెళ్లారు.

ఆంధ్రజ్యోతి: విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ ఎలా ఉంది?

తహసీల్దార్ : రాజీవ్ యువ వికాసం పథకానికి కావల్సిన పత్రాల కోసం దరఖాస్తులు చేసుకున్న 4రోజుల్లో ఇచ్చాం. దరఖాస్తుదారుడు సరైన పత్రాలు సమర్పించకపోతే విచారణ అలస్యం అవుతుంది.

ఆంధ్రజ్యోతి: రేషన్ కార్డుల పరిస్థితి ఎలా ఉంది?

తహసీల్దార్ : మీ సేవ ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారికి విచారణ జరిపి చేర్పులు, మార్పులు చేసి అందించాం. మిగిలిన దరఖాస్తులను పరిశీలించి విచారణ చేపట్టాం. త్వరలో అందజేస్తాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో భూములు ఎన్ని రిజిస్ట్రేషన్‌లు అవుతున్నాయి?

తహసీల్దార్: మండలంలో నెలకు 200లకుపైగా భూమి రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి.

- వర్ధన్నపేట (ఆంధ్రజ్యోతి)

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

• మహిళకు తీవ్ర గాయాలు


నాగేందర్ (ఫైల్)

నర్సంపేట టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందగా, భార్యకు తీవ్ర గాయాలైన సంఘటన నర్సంపేట మండలంలోని లక్నేపల్లి శివారులో బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా వున్నాయి. దుగ్గొండి మండలం బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన కపాటి నాగేందర్ (55) తన ద్విచక్రవాహనంపై భార్య స్వరూపతో కలిసి స్వగ్రామం నుంచి నర్సంపేట లక్నేపల్లి శివారులోకి రాగానే, వరంగల్ నుంచి నర్సంపేట వైపు వస్తున్న ఓమ్ని వ్యాన్ టైర్ పేలి వాహనం అదుపు తప్పి వెనుక నుంచి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో కిందపడిపోయిన నాగేందర్ తలకు, కాళ్లకు తీవ్రగాయాలు కాగా, స్వరూపకు సైతం తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వీరిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఇదేరోజు మృతి చెందాడు. మృతుడికి ఒక కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలలకు గాయాలు

నల్లబెల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో పిల్లలకు గాయాలైన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. మండల కేంద్రం నుంచి మూడుచెక్కలపల్లి గ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ కుటుంబ సభ్యులు శనిగరం క్రాస్ వద్దకు రాగానే జాతీయ రహదారిపై అదుపు తప్పి ఒక్కసారిగా కిందపడ్డారు. దీంతో బాలిక, బాలుడికి గాయాలైనట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు. అనంతరం వెంటనే చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా దవాఖానాకు బాలికను తరలించినట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

వ్యాపారి ఆత్మహత్య

గిర్మాజీపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వరంగల్-చింతల్‌పల్లి రైల్వే స్టేషన్‌లమధ్య వంచ నగిరి రైల్వేగేటు సమీపంలో బుధవారం మధ్యాహ్నం ఓ వ్యాపారి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహం వద్ద లభించిన సెల్‌ఫోన్ ఆధారంగా తను నర్సంపేట నెహ్రూనగర్‌కు చెందిన వ్యాపారి అడుప రాజేశ్వర్(46)గా గుర్తించినట్లు వరంగల్ జీఆర్‌పీ సీఐ. పి.సురేందర్ తెలిపారు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చామన్నారు. హెడ్ కానిస్టేబుల్ కె.భాస్కర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి


రాజేశ్వర్ (ఫైల్)

వర్ధన్నపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగహన కలిగి ఉండడంతో పాటు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ఎస్ఐ చందర్ కోరారు. బుధవారం వర్ధన్నపేట పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రజలకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ప్రజల నుంచి బ్యాంక్‌కు కావల్సిన వివరాలను తెలుసుకొని వాటి ఆధారంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. అపరిచితులకు వ్యక్తిగత సమాచారం తెలుపొద్దన్నారు.

మాజీ ఎమ్మెల్యే పెద్దికి సన్మానం


పెద్ది సుదర్శన్‌రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖానాపురం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించి సభను విజయవంతంగా నిర్వహించినందుకు గాను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని బుధవారం అశోక్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ముచ్చ యాదగిరిరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

సంగెం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆశాలపల్లి రోడ్డును వెంటనే పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ ఎంసీపీఐ నాయకులు నిరసన తెలిపారు. బుధవారం మండలంలోని ఆశాలపల్లి క్రాస్ రోడ్డు వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఎంసీపీఐ మండల కార్యదర్శి ఎమ్డీ.ఇస్మాయిల్ మాట్లాడారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును గ్రామస్థులు అందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోనే రాజేందర్, రౌతు శ్రీనివాస్, జక్కా ఆశోక్, సాంబయ్యలు పాల్గొన్నారు.

పేదలకు వైద్యం అందించడమే లక్ష్యం

సంగెం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ ఆకారపు రాజగోపాల్ చెప్పారు. బుధవారం మండలంలోని రాంచంద్రాపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనంలో మాధవ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించి ఆర్థికపరమైన ఇబ్బందులు లేకుండా చూడనున్నట్లు చెప్పారు. పలు రోగాలకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో బొంపెల్లి దిలీప్‌రావు, సారయ్య, స్వామిలక్ష్మణ్‌లతో పాటు పలువురు డాక్టర్ రాజగోపాల్‌ను ఘనంగా సత్కరించారు.

ట్రాక్టర్ కింద నలిగిన డ్రైవర్

• తలపైకి టైరు ఎక్కడంతో అక్కడికక్కడే దుర్మరణం

వర్ధన్నపేట రూరల్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి) : ట్రాక్టర్ టైరు తలపైకి ఎక్కడంతో డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని ఇల్లంద గ్రామ శివారులో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కట్య్రాల గ్రామానికి చెందిన ఇటికల రవి (42) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో జగ్గయ్యగూడెంలో ఇసుక తెచ్చేందుకు ఖాళీ ట్రాక్టర్‌తో రవి వెళ్తుండగా ఇల్లంద నుంచి కక్కిరాలపెల్లి రోడ్డుకు వెళ్లే దారిలో ట్రాక్టర్ అదుపు తప్పడంతో కిందపడిపోయాడు. దీంతో ట్రాక్టర్ డబ్బా టైరు కిందపడిన రవి తలపైకి ఎక్కింది. దీంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.


ఇటుకల రవి (ఫైల్)

పదోతరగతిలో సర్కార్ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో నర్సంపేట మండలంలో 1017మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 979 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో కొర్ర సారయ్య బుధవారం తెలిపారు. దీంతో మండలంలో 96 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. మండలంలోని ఇటుకాలపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన సిహెచ్. శ్రావణి 553 మార్కులతో మండలంలోనే ప్రథమ స్థాయిలో నిలిచిందన్నారు.

• నెక్కొండ (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి ఫలితాల్లో తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబర్చినట్లు ప్రిన్సిపాల్ జి.శ్రీదేవి బుధవారం తెలిపారు. ఎర్రోజు హాసిని 577మార్కులు, తడక నేహాగౌడ్ 574, సప్పిడి దివ్యశ్రీ 570, రాగం హర్షిని, తంగెల్లపెల్లి సిరి చందన 569మార్కులు సాధించినట్లు చెప్పారు. గురుకుల పాఠశాలలో 73 మంది పరీక్ష రాయగా, 98.6శాతం ఉత్తీర్ణత సాధించారని, 500పైగా మార్కులను 45మంది విద్యార్థులు పొందారని వివరించారు.

• వర్ధన్నపేట/వర్ధన్నపేట రూరల్ (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో మండలం లోని ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తమ ప్రతిభను చాటుకున్నారు. మండలంలోని చెన్నారం, ల్యాబర్తి, రామవరం, ఉప్పరపెల్లి, వర్ధన్నపేట టీడబ్ల్యూఏహెచ్ఎస్(గర్ల్స్) విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇల్లంద, నల్లబెల్లి, దమ్మన్నపేట, కట్య్రాల, వర్ధన్నపేట, ఇల్లంద కేజీబీవీ, వర్ధన్నపేట బాయ్స్ హాస్టల్స్‌లో ఇద్దరు ముగ్గురు మినహా అందరూ ఉత్తీర్ణతసాధించినట్లు ఎంఈవో శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 235 మంది విద్యార్థులకు 213 మంది పాసైనట్లు స్పష్టం చేశారు.

• ఖానాపురం(ఆంధ్రజ్యోతి) : ఖానాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 89శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అశోక్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 88శాతం, బుధరావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 94 శాతం, దబీర్‌పేటలో 75శాతం, మంగళవారిపేటలో 77 శాతం, ధర్మరావుపేటలో 100శాతం, కొత్తూరులో 90శాతం, మనుబోతుల గడ్డలో 94శాతం, కస్తూర్బాగురుకుల పాఠశాలలో 97శాతం, మోడల్ స్కూల్‌లో 88శాతం, (నెక్కొండ) మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కాగా జ్యోతిబా పూలే (నెక్కొండ) పాఠశాలకు చెందిన ఇట్టబోయిన స్పందన 557 మార్కులు సాధించింది. ఖానాపురం ఉన్నత పాఠశాల విద్యార్థి బోడ వినయ్ అత్యధికంగా 535 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు.

• చెన్నారావుపేట (ఆంధ్రజ్యోతి) : పది పరీక్ష ఫలితాల్లో మండల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారనని ఎంఈవో బైరీ సరళ బుధవారం తెలిపారు. మండలంలో 362 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, బాలురు 92శాతం, బాలికలు 96.20 శాతం ఉత్తీర్ణత సాధించారు. తూర్పటి యశ్వంత్ మండల టాపర్‌గా 555 మార్కులను సాధించారు. మండలంలోని మోడల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి బోడ కార్తీక్ 536 మార్కులు, ఉప్పరపల్లి హై స్కూల్‌కు చెందిన పూట్ల చైతన్య 529, కేజీబీవీ పాఠశాలకు చెందిన మిట్టపెల్లి అనూష 521 మార్కులను సాధించారు.

• సంగెం (ఆంధ్రజ్యోతి): మండలంలో 370 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 355మంది ఉత్తీర్ణత సాధించారు. ఓగ్లాపూర్(సంగెం)లోని మహాత్మా పూలేకు చెందిన జె.సిద్ధార్థ 558 మార్కులు, మొండ్రాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి జి.దీపిక 542, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన రక్షిత 541 మార్కులు సాధించారు.

• గీసుగొండ (ఆంధ్రజ్యోతి) : టెన్త్ ఫలితాల్లో వంచనగిరి కస్తూర్బా బాలిక విద్యాలయంకు చెందిన కె.అక్షయ 546 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచింది. విద్యాలయంలో మొత్తం 30 మంది పరీక్షలకు హాజరు కాగా, 28 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ హిమబిందు తెలిపారు. గంగదేవిపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని రక్షిత 544 మార్కులు, ఎలుకుర్తి పాఠశాలకు చెందిన బి.ప్రసన్న 524 మార్కులు సాధించారు. శాయంపేటహవేలి జడ్పీ పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం సంపత్‌రావు తెలిపారు. వంచనగిరి పీఎంశ్రీ మోడల్‌స్కూల్లో 87మందికి 84మంది ఉత్తీర్ణత సాధించారు. విశాలకుమార్ 510 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ సునీత చెప్పారు.

• దుగ్గొండి (ఆంధ్రజ్యోతి) : మండలంలో పదో తరగతి పరీక్షలకు 249 మంది హాజరు కాగా, 239 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని నాచినపల్లి, మల్లంపల్లి, తిమ్మంపేట, మహ్మదాపురం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత పొందారు.

• రాయపర్తి (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షా ఫలితాల్లో రాయపర్తి గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థినులు వందశాతం తమ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాలకు చెందిన జి. వైశాలి 546మార్కులు, జి.వైష్ణవి 541, పి. వైష్ణవి 540, బి.నవశ్రీ 535, డి.వర్షినితేజ 533, కె.వైష్ణవి 528మార్కులు సాధించగా, 500 మార్కులకు పైగా 23 మంది విద్యార్థులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఇక మండల వ్యాప్తంగా 391 మంది విద్యార్థులకు పరీక్షకు హాజరు కాగా, 370 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో స్పష్టం చేశారు.

• దుగ్గొండి (ఆంధ్రజ్యోతి): నల్లబెల్లి మండలంలో 354 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా, ఫలితాల్లో 334మంది ఉత్తీర్ణులై 95శాతం దక్కించుకున్నారు. నందిగామ ఉన్నత పాఠశాల, నల్లబెల్లిలోని కస్తూర్బా విద్యాలయంలో వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు.

మత్స్యకారుల ఉపాధికి కాంగ్రెస్ తోడ్పాటు

• ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి


కొత్తూరులో అభిషేకం నీటిని ఎత్తుకొస్తున్న ఎమ్మెల్యే

రాయపర్తి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల ఉపాధి మార్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటును ఇస్తోందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తూరులో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మ వారికి అభిషేకం నీటి బిందెను ఎత్తుకొని వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన ముదిరాజ్ కులస్తులు ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి చెరువులను ఆధునీక రించడంతో మత్స్యకారులకు మేలు జరుగుతోందని తెలిపారు. గ్రామస్థు ల కోరిక మేరకు ఆలయానికి ఉచిత విద్యుత్ అందించి, అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, కందికట్ల యాకయ్య పాల్గొన్నారు.

నర్సంపేట ఎస్‌హెచ్‌వోగా రఘు బాధ్యతల స్వీకరణ


ఎల్.రఘు

నర్సంపేట టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : నర్సంపేట పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా ఎల్.రఘు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్‌హెచ్‌వోగా పనిచేసిన డి.రమణమూర్తి వరంగల్ సీసీఎస్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో రఘు బాధ్యతలు స్వీకరించారు.

మండలంలో మోస్తరు వర్షం

వర్ధన్నపేట రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ఉదయం ఓ మోస్తారుగా వర్షంకురిసింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో పాటు అరగంట పాటు వర్షం కురియడంతో మండలంలోని ఇల్లంద, ల్యాబర్తి, కొత్తపెల్లి, నల్లబెల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది.

• రాయపర్తి(ఆంధ్రజ్యోతి):మండలంలోని ఆయా గ్రామాల్లో అకాల వర్షంతో బుధవారం రైతులు ఆందోళనచెందారు. కొనుగోలు కేంద్రాల్లో, కల్లాల్లో ఉన్న ధాన్యం తడవకుండా తార్పాలిన్లు కప్పి జాగ్రత్త పడ్డారు.

బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్న ఎస్సై

నెక్కొండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కరుడుకట్టిన నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై పెట్టే రౌడీషీటర్ కేసులను ఎస్సై మహేందర్ అక్రమంగా బీఆర్ఎస్ నాయకులపై నమోదుచేసి చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాడని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య, జిల్లా నాయకుడు కొమ్ము రమేష్, మాజీ ఎంపీపీ జాటోతు రమేష్ ఆరోపించారు. నెక్కొండలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి తమను రాజకీయంగా ఎదుర్కోలేక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతో ఎస్సైతో తమ నాయకులపై ఏకంగా రౌడీషిటర్ కేసులను పెట్టిస్తున్నారన్నారు. గతంలో నెక్కొండ సీఐగా పనిచేసిన చంద్రమోహన్‌ను తమ మాట వినడం లేదంటూ ఎమ్మెల్యే ఆకారణంగా నెక్కొండ నుంచి బదిలి చేయించారంటూ విమర్శించారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, నాయకులు భద్రయ్య, సురేష్, సాంబయ్య, రవి, హరికిషన్, శ్రీనివాస్. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

ఖానాపురం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ కగార్‌ను కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు వెంటనే నిలిపివేయాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి గొంది నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మంగళవారిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం తీసుకున్నటువంటి చర్యలు సమాజానికి గొడ్డలిపెట్టన్నారు. కార్యక్రమంలో నర్సయ్య, రమణయ్య, ఉపేందర్, కిరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన

వర్ధన్నపేట రూరల్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి):మండలంలోని రామోజీ కుమ్మరి గూడెం తండాకు చెందిన రైతులు ధాన్యం కొనుగోలు చేయాలని ఆందోళనకు దిగారు. బుధవారం మండలంలోని ఇల్లంద,రామోజీ కుమ్మరిగూడెం తండా రహదారిపై రోడ్డుకు అడ్డంగా కూర్చొని ధర్నా నిర్వహించారు. మా తండాలో సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

కొత్తపెల్లిలో అక్రమంగా మొరం తరలింపు

వర్ధన్నపేట రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొత్తపెల్లిలో బుధవారం ఆకేరు వాగులో జేసీబీ సహాయంతో అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా మొరాన్ని తరలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా మొరాన్ని తరలిస్తున్నారని స్థానికులు ఆరోపించారు.

కాంగ్రెస్ పాదయాత్ర

వర్ధన్నపేట రూరల్ (పర్వతగిరి), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తురకల సోమారం, జమాల్‌పురం, గోరుగుట్ట తండాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

నర్సంపేట టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీ వాసులకు ఇంటినంబర్లు అందించి ఇందిరమ్మఇండ్లు మంజూరి చేసి రోడ్లు, తాగునీరు., కరెంట్ సౌకర్యం కల్పించాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కల్లెపెల్లి ప్రణయదీప్, ప్రజాదండోరా జాతీయ అధ్యక్షుడు అందె రవి కోరారు. పట్టణంలోని వరంగల్‌రోడ్‌లోని 813 సర్వేనంబర్ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసి అంబేద్కర్‌నగర్ కాలనీ ఏర్పాటు చేసి నాలుగేళ్ళు గడిచిపదేళ్ళు అవుతున్న సందర్భంగా బుధవారం కాలనీ ఆవిర్భావ సమావేశాన్ని నిర్వహించారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు


తండ్రి అంతిమయాత్రలో కల్యాణి

నర్సంపేట టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : గుండెపోటుతో తండ్రి మృతి చెందగా కూతురు తలకొరివి పెట్టిన విషాదకర ఘటన నర్సంపేట పట్టణంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన జానపద కళాకారుడు మట్టెవాడ రమేశ్ (50)కు కుమారులు లేకపోవడంతో, కుమార్తె కళ్యాణి తండ్రికి తలకొరివిపెట్టి దహనసంస్కారాలు చేసింది. నిరుపేద కుటుంబాని కి చెందిన రమేశ్ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. అరగుం డు, అరమీసంతో పట్టణంలోని అంబేద్కర్‌సెంటర్‌లో నిరాహారదీక్ష చేశాడని పలువురు పేర్కొన్నారు. 2015లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నగర పంచాయతీ పరిధిలోని కళాకారులకు ఇచ్చే ఉత్తమ కళాకారుల అవార్డుతో పాటు రూ:10,116 నగదు పారితోషికాన్ని రమేష్‌కు అప్పటి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అందజేసినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన కళాకారుడు రమేష్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, కళాకారుడు మొగిలిచర్ల రాము, శ్రీరామోజు మురళి కోరారు.